## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసిన కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయ కులు శంభీపూర్ క్రిష్ణ పుట్టిన రోజు పర్వదిన సందర్భంగా మరియు విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ నందినగర్ నివాసం చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సం



4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 8, అక్టోబర్ 2025
www.prajajyothinews.com



ధారూర్ అక్టోబర్ 07( ప్రజా జ్యోతి )
గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఊపు చూపించి,బహుజనుల ఆశలకు చిరునామాగా కనిపించిన బహుజన్ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లాలో ఒక్కసారిగా అదృశ్యమవ్వడం చర్చనీయాంశంగా మారింది. 'ఏనుగు' గుర్తుతో రాష్ట్రవ్యాప్తంగా డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో గట్టి పోటీనిచ్చిన బీఎస్పీ స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి ఎక్కడ ఉందో అంతుచిక్కడం లేదు. గ్రామస్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేసుకుంటున్నామంటూ సైలెంట్‌గా ఉన్న పార్టీ, నిజంగానే ఎన్నికలకు దూరంగా ఉందా...? లేక వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తోందా...?

వివరాలు 9

# కనిపించని ఏనుగు పార్టీ .. కథేంటి...?

## - స్థానిక ఎన్నికలకు దూరమా...?

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు

- పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు ప్రముఖంగా ఉండాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు
- శంషాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ శరత్ చంద్ర
- శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కౌన్సిల్ హాల్ లో కమిషనర్ శరత్ చంద్ర సమీక్ష సమావేశం



4 లో..

## మౌలిక వస్తువులు కల్పించేందుకు నిరంతరం కృషి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
రాజేంద్రనగర్ సర్కిల్ లో సిసి రోడ్లకు 10 కోట్ల నిధులు మంజూరు
అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ ఆమోదం



2 లో..

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి.

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)** దేశ అత్యున్నత మైన న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చెయ్యడానికి సిద్దపడటం సారి కాదని దాన్ని సనాతనం తో ముడిపెట్టడం దివాలు కోరుకుంటూ రాజకీయమని వెంటనే అతనిని నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చెయ్యాలని కోరుతూ నేడు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ హమాలీ అడ్డా వద్ద నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన దర్మం పేరిట హింసను ప్రోత్సహిస్తే సనాతన దర్మం కూడా ఒప్పుకోదని, సనాతన దర్మం పేరిట దాడులు,చంపడాలు,బెదిరింపులు బీజేపీ అధికారంలోకి వచ్చాక పెరిగాయాని, సనాతన దర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని కావున సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. హిందూ మతానికి తప్పుడు అర్థం ఇచ్చిన చిన్నజీయర్ ను ఏమనలేదని ఎందుకంటె అయిన బ్రాహ్మణుడని,అదే బ్రాహ్మణుడు పై ఇలాంటి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇది న్యాయమూర్తి పై జరిగిన దాడి కాదని రాజ్యాంగం పై,బావ వ్యక్తికరణ పై జరిగిన దాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్,కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి,సిపిఐ నాయకులు శ్రీనివాస్,దేవేందర్, ప్రవీణ్,బాలయ్య,కిష్టయ్య,నాగేశ్వర్,శ్రీనివాసులు,జంబూ తదితరులు పాల్గొన్నారు.

# స్విస్ తరహా టెక్ ఎనేబుల్డ్ బ్యాంక్ లాకర్లను తెచ్చిన ఆరమ్




**హైదరాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలో ప్రీమియర్, ప్రైవేటు సేఫ్ డిపాజిట్ లాకర్ల సంస్థ అయిన ఆరమ్ హైదరాబాద్ నగరంలోకి ప్రవేశించిందని ఆరమ్ సీఈఓ, వ్యవస్థాపకుడు విజయ్ అరిశెట్టి మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 24 గంటలూ అందుబాటులో ఉండే టెక్ ఎనేబుల్డ్ బ్యాంకు లాకర్ సేవలను నగరంలోని రెండు ప్రతిష్ఠాత్మక కమ్యూనిటీలైన సత్వ మాగ్నస్, అపర్ణ సరోవర్ గ్రాండ్‌లలో అందిస్తోందన్నారు. ఈ రెండుచోట్ల రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లతో భాగస్వామ్యం ద్వారా స్విస్ తరహా భద్రత, 24 గంటల్లో ఎప్పుడైనా యాక్సెస్ చేసుకోగల సౌకర్యంతో హైదరాబాద్‌లని ఖరీదైన ఇళ్లలో సౌకర్యాన్ని ఆరమ్ సంస్థ పునర్నిర్వచిస్తోందని చెప్పారు. 2026 నాటికి 50 ప్రీమియం కమ్యూనిటీలు, 10వేల లాకర్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. బెంగళూరు, విశాఖలలో బాగా మార్కెట్ వచ్చిన తర్వాత హైదరాబాద్‌లోకి ఆరమ్ ప్రవేశించినట్లు తెలిపారు. అపర్ణ గ్రాండ్ సరోవర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోయేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.రామ మోహనరావు మాట్లాడుతూ ఆరమ్ లాకర్లతో మా సంక్షేమ సంఘం అపర్ణ నివాసులకు కేవలం అందమైన ఇళ్లే కాదు, అసాధారణ భద్రత, సౌఖ్యం కడా అందిస్తామని చెప్పగలం అన్నారు.

# మౌలిక వస్తువులు కల్పించేందుకు నిరంతరం కృషి

### - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
### రాజేంద్రనగర్ సర్కిల్ లో సిసి రోడ్లకు 10 కోట్ల నిధులు మంజూరు
### అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ ఆమోదం



**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** మౌలిక వస్తువులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని డివిజన్లలో అత్యవసరంగా నిర్మించాల్సిన సీసీ రోడ్ల పనుల మంజూరుకై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇటీవల చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభ్యర్థన మేరకు మైలార్ దేవ్ పల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్ డివిజన్లతో సహా పలు ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనుల కోసం జీహెచ్ఎంసీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం 10 కోట్ల ను మంజూరు చేసింది. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నియోజకవర్గం అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని అధికారులకు సూచించారు.

## నందిపవనపర్తి కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థిగా కొంగరి లింగం

**యాచారం, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నందివనపర్తి ఎంపీటీసీ అభ్యర్థిగా కొంగరి లింగం దరఖాస్తు చేసుకోగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నరసింహ స్వీకరించి నమోదు చేసుకున్నారు. అనంతరం లింగం మాట్లాడారు..నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మండలంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన ప్రాధాన్యత తనకు ఉందని లింగం అన్నారు. ఉద్యమంలో పోలీస్ లాఠీ దెబ్బలకు సైతం తట్టుకొని నిలబడగలిగానని అన్నారు. . మండలంలోనే పెద్ద గ్రామ పంచాయతి అయిన నంది వనపర్తిలో ఎంపీటీసీ అభ్యర్థిగా 2 మార్లు పోటీ చేశానని ఓ వైపు పేదరికం కారణం కావడంతో మరోవైపు దళిత నాయకుడు కావడంతో 2 సార్లు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందానని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నందివనపర్తి ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉండాలని కోరుకుంటున్నాననీ అన్నారు. నందివనపర్తి ప్రజల సానుభూతి తనపై ఉందని నమ్మకంతో మండల పార్టీ అధిష్టానానికి తన పేరు నమోదుకై దరఖాస్తు సమర్పించానని చెప్పారు. పార్టీకి, పార్టీ నిర్ణయానికి ఎల్లవేళల కట్టుబడి ఉంటానన్నారు. కష్టపడి పని చేస్తూ ముందుకు వెళ్తానని ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## గాగిలాపూర్ గ్రామ ప్రజల సమస్యలు విన్న బొంగునూరి కిషోర్ రెడ్డి త్వరిత పరిష్కారం కోసం హామీ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)**దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ గాగిలాపూర్ గ్రామస్థులు రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి కలిసి తమ సమస్యలను చెప్పారు వాటికి సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను తీరుస్తాము అని గాగిలాపూర్ గ్రామస్థులకు భరోసా ఇచ్చారు

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలం భ్రమరాంబికా శ్రీశ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని లికెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ శ్రీ శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఆలయ అర్చకులు వేద మంత్రాలు, ద్వానుల ద్వారా స్వామివారి ఆశీస్సులు అందించారు..ఈ కార్యక్రమంలో ఇంద్రసేన గుప్తా, శ్రీరాములు, నరసింహారెడ్డి, ఆర్ యాదగిరి, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, సురేష్, ఉలిపి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో అభిమానుల మధ్య సీనియర్ నాయకులు జర్నలిస్ట్.ముక్క దేవేందర్ గుప్తా జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్ట్ కాలనీ లో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో సీనియర్ నాయకులు, జర్నలిస్ట్ కాలనీ ఉపాధ్యక్షుడు, ముక్క దేవేందర్ గుప్తా జన్మదిన వేడుకలు, దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, ఆలయ పూజారి రాకేష్ పంతులు, శ్రీ లక్ష్మీ గణపతి విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్. గోవిందరావు, భవ్య టీవీ ఎంబి కె.వి.వి సత్యనారాయణ ,కృష్ణారావు, మల్లికార్జున్, సతీష్ ,నాయకులు అభిమానులు, ఆర్యవైశ్య సంఘం, బంధుమిత్రులు, సభ్యులు మరెన్నో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు,

## ఎన్నికల ముందస్తు చర్యగా ఐదు మంది రౌడీ శీటర్ల అరెస్టు



**కేశంపేట అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) ప్రతినిధి**ఎన్నికల ముందస్తు చర్యగా కేశంపేటలో ఐదు మంది రౌడీ షీట్లను పోలీసులు అరెస్టు చేసి తాసిల్దార్ రాజేందర్ రెడ్డి ముందు బైండోవర్ చేశారు వారు ఈ గ్రామాలకు చెందినవారుగా గుర్తించారు కొత్తపేట గ్రామానికి చెందిన భానుచందర్ 34 కేశంపేట గ్రామానికి చెందిన లిక్కి జంగయ్య 39 నిర్ధ వెల్లి గ్రామానికి చెందిన కమ్మరి నరసింహ చారి 46 కేశంపేటకు చెందిన కోసిగా మున్నూరు మహేష్ 28 కేశంపేటకు చెందిన సిరిగిరి ఎల్ల స్వామి 26 ఐదు మందిని కేశంపేట పోలీసులు ఎలక్షన్లకు ముందస్తు చర్యగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీరిని అరెస్ట్ చేసి ఎమ్మార్వో రాజేంద్రర్ రెడ్డి కి బైండ్ ఓవర్ చేశారు ఎమ్మార్వో మాట్లాడుతూ మీరు ఎన్నికల ముందు ఎలాంటి అమాంచనియ సంఘటనలకు కానీ నేరాలకు పాల్పడిన మీపై కఠిన చర్య తీసుకొనడమే కాకుండా ఆరు నెలలు జైలు శిక్ష ఒక్క వ్యక్తికి లక్ష రూపాయలు జరిమానా విధించడమే కాకుండా కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసిన కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టిన రోజు పర్వదిన సందర్భంగా మరియు విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ నందినగర్ నివాసం చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



**కేశంపేట అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని గుట్టలగడ్డ తండాకు చెందిన మాజీ స్కూల్ చైర్మన్ మూడవత్ లచ్చా నాయక్ కొన్ని రోజులుగా అనారోగ్యముతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు విషయం తెలుసుకున్న షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్బి సుందరయ్య నర్సింలు నందకుమార్ తోపాటు తండావాసులు పాల్గొన్నారు

## నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

### - వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసిన మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి



**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అసలు పేరు రత్నాకర్ అని, ఒక దొంగ నుండి బ్రహ్మర్షిగా మారిన వ్యక్తి వాల్మీకి మహర్షి అన్నారు. ఆయన మహర్షి నారదుడిని ఎదురైన తర్వాత రామాయణాన్ని 24 వేల శ్లోకాలు మహాకావ్యంగా రాశారన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు తపస్సులో లీనం కావడంతో అతని చుట్టూ పుట్టలు పెరిగినందున అతనికి వాల్మీకి అని పేరు వచ్చింది అన్నారు. వాల్మీకి ని ఆదికవి కూడా అంటారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మున్సిపల్ కమిషనర్ నాగేంద్రబాబు, నార్సింగి మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డిఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, జేఏవో కృష్ణయ్య, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, ఔవుట్సోర్సింగ్ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాయణం చరిత్రను రాసిన గొప్ప కవి వాల్మీకి మహర్షి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**
**శంషాబాద్, బండ్లగూడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**
**వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** రామాయణం లాంటి చరిత్రను రాసిన గొప్ప కవి వాల్మీకి మహర్షి అని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్, శంషాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శంషాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం, తోపాటు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ శరత్ చంద్ర పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అసలు పేరు రత్నాకర్ అని, ఒక దొంగ నుండి బ్రహ్మర్షిగా మారిన వ్యక్తి వాల్మీకి మహర్షి అన్నారు. ఆయన మహర్షి నారదుడిని ఎదురైన తర్వాత రామాయణాన్ని 24 వేల శ్లోకాలు మహాకావ్యంగా రాశారన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు తపస్సులో లీనం కావడంతో అతని చుట్టూ పుట్టలు పెరిగినందున అతనికి వాల్మీకి అని పేరు వచ్చింది అన్నారు. వాల్మీకి ని ఆదికవి కూడా అంటారన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపాలిటీ, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, ఔవుట్సోర్సింగ్ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైరాకి కూడా నుండి నార్సింగి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం బ్లాక్ అధ్యక్షుడు నవీన్ కుమార్**
**మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్రకు వినతిపత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** బైరాకి కూడా నుండి నార్సింగి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం బ్లాక్ అధ్యక్షుడు నవీన్ కుమార్ అన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగి కూడా నుండి నార్సింగి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ మంగళవారం బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. బైరాగి గూడా నుండి నార్సింగి వెళ్లాలంటే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. భారీ వర్షాలకు రోడ్ అంతా పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారిందన్నారు. ఆ గుంతల కారణంగా బైకులు నడిపేవారు ఎంతోమంది కిందపడి గాయాలైన ఘటన కూడా ఉన్నాయన్నారు. మేమంతా సొంతంగా జేసీబీ సాయంతో ఆ రోడ్డు గుంతలను పూడ్చడానికి ప్రయత్నిస్తే అక్కడ ఉండే ఆర్మీ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్మీ అధికారులతో చర్చించి రోడ్డు మరమ్మతుకు అనుమతి తీసుకొని రోడ్డును బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపిటిసి భోగాల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐ గవాయి పై దాడి హేయమైన చర్య



### - సీజేఐ పై దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన చేవెళ్ల న్యాయవాదులు

**చేవెళ్ల అక్టోబర్ 7(ప్రజా జ్యోతి ):** భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై దాడి హేయమైన చర్య అని చేవెళ్ల కోర్టు న్యాయవాదులు మండిపడ్డారు. మంగళవారం చేవెళ్ల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ముకురమ్ నర్సిములు ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజేఐ గవాయి పై డాడీ రాజ్యాంగంపై దాడి చేయడమేనని అన్నారు. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి సందర్భంలోనూ సహించబోమని హెచ్చరించారు. సనాతన ధర్మం ముసుగులో రాజ్యాంగాన్ని అవమానించేలా.. దేశ అత్యున్నత పదవుల్లో ఒకరైన సీజేఐపై షూతో దాడికి యత్నించడం దారుణమని మండిపడ్డారు. నిందితుడు న్యాయవాది రాకేష్ కిషోర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను కాపాడటానికి ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్ట్ బహిష్కరణలో చేవెళ్ల బార్ అసోసియేషన్ ట్రెజరర్ రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ పి మల్లేష్, స్పోర్ట్స్ సెక్రటరీ ఏ ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ తలారి ప్రకాశం, ఈశ్వరయ్య, సీహెచ్ రవీందర్, ఎం శివరాజ్, ప్రదీప్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కే కుమార్, న్యాయవాదులు బిర్ల వెంకటేశం, యాది రెడ్డి, ఎన్ చంద్ర శేఖర్, సురేష్, నాగి రెడ్డి, జైపాల్, తాజుద్దీన్, గౌతం రెడ్డి, రోజా రెడ్డి, విటలయ్య, రాజశేఖర్, రవీందర్, భూపాల్, గోపాల్ గౌడ్, శ్రీనివాస్, సుదర్శన్, ఆనంద్, మహేష్, సతీష్, లోకేశ్వరి, స్వప్న, ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు

**- పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు ప్రముఖంగా ఉండాలి**
**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు**
**-శంషాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ శరత్ చంద్ర**
**-శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కౌన్సిల్ హాల్ లో కమిషనర్ శరత్ చంద్ర సమీక్ష సమావేశం**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ మున్సిపాలిటీలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవని శంషాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ శరత్ చంద్ర హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కౌన్సిల్ హాల్ లో శంషాబాద్ మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ శరత్ చంద్ర మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పత్రల జారీ, ఎల్ఆర్ఎస్, భవన నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణల పై చర్యలు, అడ్వర్ టైస్మెంట్, పన్నుల వసూలు కోర్టు కేసులు, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాదన, స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం, భువన్ జీయో ట్యాగ్గింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, రిపైర్స్, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారము మొక్కలు నాటుట మరియు సంరక్షణ పై కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ శరత్ చంద్ర చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీలో ప్రత్యేకంగా పారిశుధ్యం పై దృష్టి సారించాలని పారిశుధ్యంలో అలసత్వం వహిస్తే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 111 జీఓకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిపై కూడా నివేదిక సమర్పించాలని నివేదిక ఆధారంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వ్యాపార సముదాయాల యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే సీట్ చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరిగిందని ఎక్కడైనా ప్లాస్టిక్ అవార్డు వాడితే వారికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలో మిగిలి ఉన్న పనులు అన్నింటిని సమీక్షించడం జరిగిందని, నివేదిక ఆధారంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ్ మున్సిపాలిటీ కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మేనేజర్, డిఈ,ఎఈ, సానిటరీ ఆఫీసర్లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 2కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు



**సికింద్రాబాద్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో 2కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారు చేయించినట్లు బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి తెలిపారు. వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి, జి హెచ్ ఎం సి వీధి విద్యుత్ దీపాల వింగ్ డిఈ స్వప్న లతో హనుమాన్ నగర్ లో పనులు పరిశీలించారు. హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు కాలనీలో సమస్యలను పరిష్కరించడానికి కొత్త డ్రైనేజీ పైపులైన్ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకు వెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి హనుమన్ నగర్ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తక్షణమే నిధుల మంజూరుకై ప్రతిపాదనలు పంపించి నిధులు మంజూరు అయ్యే విధంగా చూస్తామని ఎంపి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిదంగా హరిజన బస్తీ,వడ్డెర బస్తీలలో నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం అక్కడి వాటర్ వర్క్స్ మేనేజర్ తో కలిసి పర్యటించి మంచినీటి సౌకర్యానికై ఒక కోటి రూపాయలు,అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు మరో కోటి రూపాయల ప్రతిపాదనలు తయారుచేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాజు ముదిరాజ్,ఎగుర్ల మల్లేష్,ఖదీర్,నర్సింహా రాజు,శ్రీధర్,శిరీష్,ఐలేష్,బాలరాజు,రమేష్ గౌడ్,శంకర్,రవి,కనకయ్య,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.




# పెంచిన బస్ చార్జీలను తగ్గించాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**

**చేవెళ్ల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం బస్సు టికెట్ ధరలను పెంచి పేద ప్రజలు విద్యార్థులపై భారం వేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్యుడిపై పెద్ద భారం మోపిందని ఆరోపించారు. ఒక్కో టికెట్ ధర సుమారు పది రూపాయలు పెంచి నెలకు 500 నుంచి 600 రూపాయల అదనపు భారాన్ని సామాన్య ప్రజలపై వేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు అన్ని రకాల ధరలను పెంచుతున్నారని మండిపడ్డారు. ఆర్టీసీ చార్జీలతో పాటు వాహనాల రిజిస్ట్రేషన్ చార్జీలు అలాగే మద్యం ధరలు కూడా పెంచారని గుర్తు చేశారు. రేవంత్ ప్రభుత్వం చార్జీలు పెంచి సామాన్యుల జీవితాన్ని నరకం చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అంటూనే మరోవైపు మగవారిపై బస్సు చార్జీలు పెంచి రెండు భారాలను సమానం చేశారన్నారు. సామాన్య ప్రజలకు నిజమైన ఊరట దక్కాలంటే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందే అని ఆయన పేర్కొన్నారు.



## ఈనెల 9న రతన్ నావెల్ టాటా మొదటి వర్ధంతి సందర్భంగా సదస్సు



**హైదరాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** భారతదేశ పారిశ్రామికవేత్త, దాత, పద్మభూషణ్, పద్మ విభూషణ్ రతన్ నావెల్ టాటా మొదటి వర్ధంతి అక్టోబర్ 9వ తేదీన ఉదయం 11 గంటలకు మైదిపట్నంలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఆటో నమస్ ఆడిటోరియంలో 'రతన్ నావెల్ టాటా లెసన్స్ ఫ్రం ఏ లైఫ్ ఆఫ్ ఇంటిగ్రిటీ అండ్ ఇన్నోవేషన్ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్, గౌరవ కార్యదర్శి బండారి దయానంద్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని పాఠశాల, కళాశాల స్థాయిలో వ్యాసరచన పోటీలను తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో నిర్వహించామని గెలుపొందిన విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం, ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఏ.పాట్రిక్, సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సిస్టర్. విజయ రాణి, ఎస్.డి.ఎస్.ఎం.సి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బండారు దయానంద్ యాదవ్, సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ అధినేత హెచ్.ఓ.డి మహిత దావల తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

## అంగన్వాడి పాఠశాల భవన నిర్మాణానికి కృషి.

**సికింద్రాబాద్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** బాలంరాయి ఇద్గా అంబేద్కర్ నగర్ లో



బస్తివాసులకు అంగన్వాడి పాఠశాల భవనం నిర్మించేందుకు కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. మంగళవారం ఈద్గా అంబేద్కర్ నగర్ లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బస్తివాసులు అంగన్వాడి పాఠశాలతో పాటు శిదిలావస్థకు చేరిన మరుగుదొడ్లు కూల్చివేయాలని కోరారు. త్వరలో నూతన కమ్యూనిటీ హాల్,టాయిలెట్స్,అంగన్వాడీ పాఠశాల భవనం నిర్మిస్తామని ఆయన తెలిపారు. అదేవిదంగా కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు సీతారాం పురంలో ప్రసిద్ధి చెందిన శివ పంచాయతన హనుమాన్ ఆలయంలో ప్రతి పౌర్ణమి రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యం లో అన్నదానం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నదానం అన్ని దానల కన్న గొప్ప దానమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజేష్ యాదవ్,జమీల్,దాల్ రాజు,అన్నానగర్ మురళి,చంటి,సాయిబాబా యాదవ్,మనోహర్,రాజేందర్,శ్రీకాంత్ రెడ్డి,నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు 2 లో ఉద్యోగం సాధించిన శివమణికి సన్మానం

**- సన్మానించిన వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి, అధ్యాపకులు**

**చేవెళ్ల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** తమ కళాశాలలో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థి శివమణి ఇటివలె వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో ఉద్యోగం సంపాదించడం హర్షనియమని వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం శివమణిని కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. 2016 - 18 లో కళాశాలలో సీఈసీ గ్రూప్ చదివి ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించి రంగారెడ్డి జిల్లా టాపర్ గా నిలిచారని రాష్ట్ర ర్యాంకులో ఏడో స్థానం సాధించారని గుర్తు చేశారు. గ్రూపు 2 సాధించడం మా కళాశాలకు ఎంతగానో సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ అన్నారు. శివమణి తల్లి లేకపోవడంతో ఎన్నో ఆర్థిక కష్టాలు ఎదుర్కొని చదువే లక్ష్యంగా పెట్టుకొని తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడని శివమణిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల అంత ముందుకు సాగాలన్నారు.



# దళితుడు పక్కన కూర్చుంటే జీర్ణించుకోలేక పోతున్నారు

-అడ్లూరి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి
-మంత్రి పొన్నం వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం వెంటనే స్పందించాలి
-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ డిమాండ్
-పదేళ్ల తర్వాత దళితుడు మంత్రివర్గంలోకి వస్తే జీర్ణించుకోరా
-క్షమాపణలు చెప్పని పక్షంలో మాదిగల ఆగ్రహానికి గురిగాక తప్పదు



**హైదరాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :** ఇటీవల ఓ సమావేశంలో తెలంగాణ మాదిగ సమాజాన్ని కించపరిచేలా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో హుస్నాబాద్ లో భవిష్యత్ లో గెలువకుండా చేస్తామని అన్నారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల యాదగిరితో కలసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక బీసీ మంత్రి అయి ఉండి సహచర మంత్రిని గౌరవించకుండా మాట్లాడిన మాటలకు సమాజం సిగ్గుతో తల వంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. క్షమాపణలు చెప్పని పక్షంలో మాదిగల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించినప్పటి నుంచి మాదిగ జాతి అండగా అండగా నిలబడిందని గుర్తు చేశారు. దళితుడు తమ పక్కన సమానంగా కూర్చుంటే జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం స్పందించాలని అన్నారు. లేక లేక పది సంవత్సరాల తర్వాత దళితుడికి మంత్రివర్గంలో స్థానం వస్తే జీర్ణించుకోలేరా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కేదాసి మోహన్, మంచాల యాదగిరి, చింత బాబు, మల్లెపోగు శ్రీనివాస్, జంబులెయ్య, జీడి నరసింహ, సంగపాక ఏసు తదితరులు పాల్గొన్నారు.

# అదరగొట్టిన కోల్‌కతా కొచ్చిపై ఘన విజయం

-ఘనంగా ప్రైమ్ వాలీబాల్ లీగ్ నాలుగో సీజన్

**హైదరాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :** ఆర్ఆర్ కేబుల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నాలుగో సీజన్ లో కోల్‌కతా థండర్‌బోల్ట్స్ అదిరిపోయే ప్రదర్శనతో బోణీ కొట్టింది. మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో థండర్‌బోల్ట్స్ 3-1 ( 12-15, 15-12, 15-6, 19-17) తేడాతో కొచ్చి బ్లూ స్పైకర్స్‌పై అద్భుత విజయం సాధించింది. కోల్‌కతా విజయంలో కీలక పాత్ర పోషించిన పంకజ్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. గత మ్యాచ్‌లో గెలిచిన ఉత్సాహంతో బరిలోకి దిగిన కొచ్చి బ్లూ స్పైకర్స్, హేమంత్ పవర్‌ఫుల్ సర్వీసులతో మ్యాచ్‌ను దూకుడుగా ప్రారంభించింది. ఇరు జట్ల డిఫెన్స్ పటిష్టంగా ఉండటంతో పాయింట్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. కొచ్చి సెట్టర్ బైరాన్ కెటుకారిస్ తెలివైన పాస్‌లతో కోల్‌కతాను ఒత్తిడిలోకి నెట్టి తొలి సెట్‌ను తమ జట్టుకు అందించాడు. అయితే రెండో సెట్ నుంచి కోల్‌కతా అసలు ఆట మొదలు పెట్టింది. కెప్టెన్ అశ్వల్ రాయ్, పంకజ్ శర్మ పదునైన దాడులతో కొచ్చి కోర్టులో అలజడి సృష్టించారు. మరోవైపు, అభిషేక్ సూపర్ సర్వ్‌తో ఆకట్టుకున్నా, కొచ్చి జట్టు చేసిన అనవసర తప్పిదాలు వారికి ప్రతికూలంగా మారాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న కోల్‌కతా రెండో సెట్‌ను గెలిచి మ్యాచ్‌ను సమం చేసింది. మూడో సెట్‌లో కోల్‌కతా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. మిడిల్ జోన్‌లో మాటిన్ తకవర్ అద్భుతంగా రాణించడంతో కొచ్చి జట్టు తేలిపోయింది. ఈ సెట్‌ను కోల్‌కతా 15-6తో సునాయాసంగా కైవసం చేసుకుంది. ఇక నాలుగో సెట్ నువ్వానేనా అన్నట్టు సాగింది. విజయం కోసం కొచ్చి చివరి వరకు పోరాడినప్పటికీ, కీలక సమయంలో మాటిన్ అద్భుతమైన బ్లాక్‌తో కోల్‌కతాకు 19-17తో సెట్‌తో పాటు మ్యాచ్‌ను కూడా అందించాడు. ఈ సీజన్‌లో కోల్‌కతాకు ఇదే తొలి విజయం.




# ఓట్ చోరీతో భారత ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బిజెపి

## - ఎఐసిసి ఇంచార్జ్ సెక్రటరీ విశ్వనాథన్





**సికింద్రాబాద్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలక్షన్ కమీషన్ తో కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి,పౌరుల ప్రాథమిక హక్కు అయిన ఓట్లను దొంగలిస్తు దొడ్డిదారిన అధికారాన్ని చేజిక్కించుకుంటు ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేస్తుందని ఎఐసిసి ఇంచార్జి సెక్రటరీ విశ్వనాథన్ అన్నారు.ఎఐసిసి అగ్ర నాయకులు,ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా రాష్ట్రంలోనే మొట్టమొదటి సిగ్నేచర్ క్యాంపెయిన్ మంగళవారం నియోజకవర్గంలోని బాలంరాయి చౌరస్తాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాలు చేసి తమ నిరసనను తెలియజేశారు.సంతకాల సేకరణ అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతు ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడుతుందని ఆరోపించారు.బిజెపి ఓట్ల చోరీకి పాల్పడకుండా ఉంటే మొన్నటి ఎన్నికలలోనే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదని,ఇటీవలనే తమ నేత బెంగళూరులో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓట్ల చోరీ జరుగుతున్న తీరును కళ్ళకు కట్టినట్లు వివరించారని అన్నారు.గత ఎన్నికలకు ముందు రాహుల్ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్రలో బిజెపి చేస్తున్న ఈ కుట్రలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారని,కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తమకు అవసరమైనప్పుడు ఎలక్షన్ కమిషన్ ద్వారా ఓట్లను చేర్చుకోవడం,అవసరం లేనప్పుడు ఓట్లను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు.అనంతరం రాజ్యసభ ఎంపి అనీల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే శ్రీగణేష్ లు మాట్లాడుతు రాబోయే బీహార్ ఎన్నికలలో కూడా బిజెపి ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై నోటిఫికేషన్ కు ఒకరోజు ముందు అక్కడి మహిళల ఖాతాలో డబ్బులను జమ చేశారని,ఎలక్షన్ కమిషన్ అనేది స్వయం ప్రతిపత్తి సంస్థ అని అలాంటి సంస్థ ఇలాంటి చర్యలను సమర్థించడం సమంజసం కాదన్నారు.దేశంలో యువత రాజకీయాల్లోకి వచ్చి చైతన్యం కావాలనే ఉద్దేశంతోనే దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 18ఏళ్ళకే ఓటు హక్కు కల్పించారని అన్నారు.కాని నేటి ఎలక్షన్ కమిషన్ తీరుతో ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని,ఓటు చోరీకి వ్యతిరేకంగా సిగ్నేచర్ క్యాంపెయిన్ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.రాహుల్ ఓట్ చోరీకి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా దేశవ్యాప్తంగా 5కోట్ల సంతకాలను సేకరించి రాష్ట్రపతికి అందించాలనేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని,కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి భారీగా సంతకాలు సేకరణ చేసి అధిష్టానానికి అందిస్తామని పేర్కొన్నారు.రాష్ట్రపతి వెంటనే ఎలక్షన్ కమిషన్ ను ప్రక్షాలన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,శాంసన్ రాజు,పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి గ్రీన్‌ప్రో సర్టిఫైడ్ సొల్యూషన్ శ్రేణితో కూడిన మొదటి లైటింగ్ కంపెనీగా అవతరించిన క్రాంప్టన్




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రికల్ కంపెనీలలో ఒకటైన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ మరో సుస్థిరత్వ మైలురాయిని సాధించింది. కంపెనీ యొక్క మొత్తం బి2బి లైటింగ్ ఉత్పత్తి శ్రేణికి గ్రీన్‌ప్రో సమ్మిట్ ఇండియా 2025లో ప్రతిష్టాత్మక సి %××% గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ (టైప్-1 ఎకోలేబుల్) లభించింది. దీనితో క్రాంప్టన్ పూర్తి గ్రీన్‌ప్రో సర్టిఫైడ్ సొల్యూషన్ శ్రేణిని కలిగి ఉన్న మొదటి లైటింగ్ కంపెనీగా నిలిచింది.క్రాంప్టన్ తన సీలింగ్ ఫ్యాన్లకు మొట్టమొదటి గ్రీన్‌ప్రో ఎకోలేబుల్ సర్టిఫికేషన్ పొందిన ఒక సంవత్సరం తర్వాత ఈ గుర్తింపు లభించింది.ఇది ఉత్పత్తి వర్గాలలో పర్యావరణ బాధ్యతను నడిపించడంలో కంపెనీ నిబద్ధతను నొక్కి చెబుతుంది.గ్రీన్‌ప్రో ఎకోలేబుల్ సర్టిఫికేషన్ అనేది ఒక ప్రతిష్టాత్మక గుర్తింపు.ముడి పదార్థాల సోర్సింగ్,తయారీ ప్రక్రియల నుండి, ఉప యోగం సమయంలో శక్తి సామర్థ్యం,కాలం చెల్లిన తరువాత బాధ్యతాయుతంగా పారవేయడం లేదా రీసైక్లింగ్ వరకు ఇది ఒక ఉత్పత్తి యొక్క మొత్తం జీవిత చక్రంలో ఒక సంస్థ పర్యా వరణ పనితీరును ధృవీకరిస్తుంది. భారతదేశంలో, ఈ సర్టిఫికేషన్ ను కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రోత్సహిస్తుంది.ఇది గ్లోబల్ ఎకోలేబులింగ్ నెట్‌వర్క్ ద్వారా గుర్తింపు పొందింది.ఇది ప్రపంచవ్యాప్తంగా సమన్వయంతో కూడిన ఎకోలేబులింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తి ఉందని నిర్ధారి స్తుంది.తన ప్రొఫెషనల్ లైటింగ్ శ్రేణికి ఈ సర్టిఫికేషన్ పొందడం ద్వారా క్రాంప్టన్ నిర్మాణ వస్తువులు, తయారీ,మౌలిక సదుపాయాల రంగాలకు నిజంగా సుస్థిరదాయక పరిష్కారాలను అందించడంలో తన నిబద్ధతను ప్రదర్శిస్తుంది.క్రాంప్టన్ యొక్క మొత్తం బి2బి లైటింగ్ శ్రేణి విశ్వసనీయత, పనితీరు, శక్తి సామర్థ్యాన్ని సుస్థిరమైన పద్ధతులతో మిళితం చేయడానికి రూపొందించబడింది.ఇండోర్, ఇండస్ట్రియల్, అవుట్‌డోర్, సోలార్, హై-మాస్ట్ లైటింగ్ వర్గాలలో విస్తరించి ఉన్న గ్రీన్‌ప్రో సర్టిఫైడ్ సొల్యూషన్‌లతో, క్రాంప్టన్ ఇప్పుడు వ్యాపార సంస్థలు,సంస్థలు తమ గ్రీన్ బిల్డింగ్, సుస్థిరత్వ లక్ష్యాలను చేరుకోవడంలో మద్దతు ఇవ్వడానికి ప్రత్యేక స్థానం పొందింది. ఈ విజయంపై సంస్థ ఎండీ, సీఈఓ ప్రోమీత్ ఘోష్ ఇలా అన్నారు.క్రాంప్టన్‌లో సుస్థిరత్వం మా ఆవిష్కరణలో ప్రధాన మైంది.భారతదేశంలో పూర్తి గ్రీన్‌ప్రో సర్టిఫైడ్ సొల్యూషన్ శ్రేణిని సాధించిన మొట్టమొదటి లైటింగ్ కంపెనీగా మేం గర్విస్తున్నాం.ఈ గుర్తింపు మా సీలింగ్ ఫ్యాన్ మోడల్‌కు మునుపటి సర్టిఫికేషన్‌తో సహా సుస్థిరత్వ ప్రశంసల జాబితాలో మా పెరుగుతున్న జాబితాను జోడిస్తుంది.ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు,బాధ్యతాయుత మైన పద్ధతులకు మా నిబద్ధతను ధృవీకరిస్తుంది.ఇది అధిక పనితీరు, నమ్మకమైన ఉత్పత్తులను అందించడంలో మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. అదే సమయంలో ప్రజ లతో పాటు గ్రహం మీద కూడా అర్థవంతమైన ప్రభావాన్ని చూపుతుంది.ఈ మైలురాళ్ళు అన్నీ కలగలసి భారతదేశానికి పచ్చని,మరింత సుస్థిరమైన భవిష్యత్తును నిర్మించే దిశగా క్రాంప్టన్ ప్రయాణాన్ని ప్రతిబింబిస్తాయి అని అన్నారు.క్రాంప్టన్ భారతదేశ సుస్థిరత్వ కమ్యూనిటీ సారథ్య సంస్థలలో ఒకటిగా గుర్తింపు పొందింది.

# కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం**

**- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం**



**చేవెళ్ల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని న్యాలట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 240 లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది భూకబ్జాదారులు కొంతమంది రాజకీయ నాయకులు కబ్జా చేసి క్రయవిక్రయాలు చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం మండిపడ్డారు. మంగళవారం రామన్నగూడెం సిపిఐ గ్రామ కార్యదర్శి పాపయ్య ఆధ్వర్యంలో నిరుపేదలకు కేటాయించబడిన ఇండ్ల స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని ప్రభుత్వ భూమిని భూ కబ్జా దారుల నుంచి కాపాడి ప్రభుత్వ భూమిని పరి రక్షించాలని చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ అధికారులు వెంటనే కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి గతంలో ప్రభుత్వము ఎవరెవరికి పట్టాలు ఇచ్చారు పరిశీలించి ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, గ్రామ శాఖ కార్యకర్తలు కిష్టయ్య అంజయ్య సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూమిని నమ్ముకుని బతుకుతే...

# రేవంత్ రెడ్డి అమ్ముకొని బతుకుతున్నాడు

**- జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):** రైతులు భూములు నమ్ముకుని బతుకుతుంటే, రేవంత్ రెడ్డి భూములు అమ్ముకుని బతుకుతున్నాడని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో కలిసి నవాబ్ పెట్ మండలం చిట్టి గిద్ద గ్రామంలో త్రిపుల్ ఆర్ బాధిత రైతులను పరామర్శించారు. తక్కువ ధరలకు తమ భూములు లాక్కునేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఎలాగైనా తమ భూములను కాపాడాలని కోరిన బాధిత రైతులకు ఈ విషయంలో ఎల్లవేళలా అండగా ఉంటామని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు భూములు నమ్ముకుని బతుకుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం భూములు అమ్ముకుని బతుకుతున్నాడని. రాష్ట్రంలో విలువైన భూములపై కన్నేసిన వాటిని అమ్మే పనిలో నిమగ్నమైపోయారని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి త్రిపుల్ ఆర్ (రీజనల్ రింగ్ రోడ్) అలైన్మెంట్ పైన కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి , స్పీకర్ , మంత్రులు ఎమ్మెల్యేలు త్రిపుల్ అర్ బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ఒకసారి వారి బాధలు వినాలని అన్నారు. బాధిత రైతులందరు పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులను వారి ఇళ్లకు వెళ్లి నిలదీయండని సూచించారు. మన వికారాబాద్ జిల్లా నుంచి ముఖ్యమంత్రి ఉండడంతో జిల్లా ప్రజలందరు అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు... కానీ ఆనాటి రోజులు తెస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజంగానే అందరిని రోడ్డుమీదకు లాగారని విమర్శించారు. తన ఫ్యూచర్ ఏంటో తెలియని ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ అని గొప్పలకు వెళ్తున్నాడని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి లేదా సంతృప్తి కలిగేలా పరిహారం అందించి, వారి పూర్తి అంగీకారంతో మాత్రమే భూ సేకరణ జరపాలని అన్మారు. పాలకులు, అధికారుల సమన్వయ లోపంతో అనేకమైన తప్పులతో జీవోలు జారీ చేసి, రైతులను, ప్రజలను అయోమయానికి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఇడబ్ల్యు ఐ డి సి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ దేశామొల్ల ఆంజనేయులు, భరత్ రెడ్డి, దయాకర్ రెడ్డి, విజయ్, శాంతకుమార్, గౌస్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

**ఉపాధ్యాయ సంఘాల నాయకుల డిమాండ్**

**మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు తరలిస్తే ఐక్య కార్యచరణ ప్రకటించి ఉద్యమానికి సిద్ధం**



**కొడంగల్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి న్యూస్ :** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు, మంగళవారం కోడంగల్ లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు పై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలిస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని ఇక్కడి నుండి తరలిస్తే ఈ ప్రాంతం నష్టపోతుందని అన్నారు, మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని భూసేకరణ చేశారని అన్నారు, కోడంగల్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో కోడంగల్ అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు రావడంతో ఈ ప్రాంతం కొంతమేర అభివృద్ధి కి నోచుకుంటుందని అనుకుంటున్నా సమయంలోనే తరలిస్తున్నారనే వార్తలతో ఈ ప్రాంత ప్రజలు అయోమయ స్థితిలోకి వెళ్లారన్నారు, మొదటి నుంచి అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతున్న కొడంగల్ మెడికల్ కాలేజీ వస్తే అభివృద్ధి జరుగుతుందని భావిస్తే దాన్ని తరలించడంతో మరింత వెనుకబాటుకు గురవుతుందన్నారు, మరోవైపు విద్య, వైద్య రంగాలలోనూ వెనుకబాటు తనమే ఉందన్నారు, ప్రభుత్వం మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు ఆపాలని డిమాండ్ చేశారు,కోడంగల్ నియోజకవర్గ కేంద్రం అభివృద్ధి జరగాలంటే మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు తరలింపు ఆపాలన్నారు, ప్రభుత్వం తరలిస్తున్నట్లు వస్తున్న దానిపై స్పష్టత నివ్వాలన్నారు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కాడ ప్రత్యేక అధికారిని కలిసి తరలింపు పై మెమోరండం అందిస్తామన్నారు, కాడ నుండి స్పష్టత రాకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలిపారు, ప్రభుత్వం నుండి స్పష్టత రాకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యచరణ ప్రకటించి ఉద్యమాన్ని వివిధ రూపాల్లో కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్. అబ్దుల్ హక్. ముత్యప్ప. నరసింహులు. అశోక్. విష్ణు. దినేష్. క్రాంతి కుమార్. నారాయణ. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలకు సరస్వతి మాత విగ్రహాలు అందజేత

**ఆలయ వ్యవస్థాపకులు సదా వెంకట్**



**యాచారం, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** విద్యారణ్య భారతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో జ్ఞాన సరస్వతి అమ్మవారి విగ్రహాలు అందించే పవిత్ర కార్యం నిరంతరం కొనసాగుతుందని ఆలయ వ్యవస్థాపకులు సదా వెంకట్ చెప్పారు. గుణ సంపద గల వ్యక్తుల నిర్మాణానికి విద్యాలయాలు తోడ్పడాలని తద్వారా దేశ భవిష్యత్తు ఉజ్జ్వలమవ్వాలన్న ఆశయ స్ఫూర్తితో నందివనపర్తిలోని జ్ఞాన సరస్వతి దేవాలయం ద్వారా అన్ని స్థాయిల విద్యాసంస్థలకు జ్ఞానప్రదాత, చదువుల తల్లి శ్రీ సరస్వతిమాత విగ్రహాలను అందించేందుకై సంకల్పించినట్లు చెప్పారు. అన్ని విద్యాసంస్థలకు అమ్మవారి విగ్రహాలు అందించాలనే సదాశయంతో జ్ఞానసరస్వతి దేవాలయం సిద్ధంగా ఉందన్నారు. 2018లో మూడు రోజుల పాటు, 108 సరస్వతి మాత విగ్రహాలతో శ్రీ సరస్వతి మహా యజ్ఞం నిర్వహించి తెలంగాణాలోని వివిధ విద్యాసంస్థలకు అందించబడ్డాయని చెప్పారు. 2025 ఏడాదికి గాను విద్యాసంస్థలకు అందించే సరస్వతి మాత విగ్రహాలు ఒరిస్సా రాష్టం నుండి తెప్పించి, దేవాలయంలో వాయు ప్రతిష్ఠకు సంబంధించిన సంస్కారాలు పూర్తయ్యాక త్వరలోనే విద్యాసంస్థలకు అందించనున్నట్లు చెప్పారు. ఇప్పటి వంటకు విగ్రహాలు పొందిన పాఠశాలలో తమ విద్యాసంస్థలలో జరిగిన మార్పులు, తమ విద్యార్థులలో జరిగిన గుణ వికాసంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

# ఇందిరమ్మ సమగ్ర కుటుంబ సర్వే డేటాఎంట్రీ బిల్లు ఇప్పించండి

**-ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన**

**-రాజశేఖర్ ప్రశాంత్ మహేందర్ ఆకాష్**



**బషీరాబాద్ అక్టోబర్08 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజు ఎంపీడీవో కార్యాలయం నందు ఇందిరమ్మ సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బిల్లు మంజూరు చేయగలరని ఎంపీడీవో విజయకుమార్ కు వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంలో డాటా ఎంట్రీ రాజశేఖర్ మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో ఇందిరమ్మ సమగ్ర కుటుంబ సర్వే ప్రైవేట్ వ్యక్తులచే ఆన్లైన్లో వివరాలు నమోదు చేయడం జరిగింది టోటల్ 13 వేల అప్లికేషన్స్, ఒక్కొక్క దరఖాస్తుకు 30 రూపాయలని చెప్పడం జరిగింది ఇంతవరకు 10 నెలలు అవుతున్న బషీరాబాద్ మండలం 57మంది డాటా ఎంట్రీ చేసిన వారికి డబ్బులు ఇవ్వలేదు అదే గవర్నమెంట్ ఉద్యోగస్తులైనటువంటి సుప్రవేజర్లకు మాత్రం డబ్బులు మంజూరు చేయడం జరిగింది మేము కష్టపడి రాత్రి బౌలు ఇందిరమ్మ కుటుంబ సర్వే చేస్తే నిరుద్యోగులైన అటువంటి మాకు ఇవ్వకుండా ప్రభుత్వం నుండి వచ్చిన వెంటనే ఇస్తామని చెప్పడం మాత్రమే జరుగుతుంది మా కుటుంబాలు ఏ విధంగా నడవాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. మా డబ్బులు ఎనిమిది రోజులు ఇవ్వకుంటే ఇక్కడే ఎంపీడీవో కార్యాలయం ముందు 57 మందిమి కలిసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఎంపీడీవో విజయకుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ డేటా ఏంటి సర్వే నిధుల గురించి అకౌంట్ నెంబర్స్ ట్రెజరర్ కు పంపించినం ప్రభుత్వం నుండి అప్రూవల్ అయింది డబ్బులు వచ్చిన వెంటనే తప్పకుండా మీ అకౌంట్లో వేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో డాటాఎంట్రీ ఆపరేటర్లు, రాజా శేఖర్, ప్రశాంత్,ఆకాష్ ధనరాజ్ , మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు మహారాజ్ ను కలిసిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ అక్టోబర్ 07ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజు నివాసం నందు మంగళవారం రోజు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో స్థానిక ఎలక్షన్ల గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడుకోవడం జరిగింది. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ వారి నివాసం నందు కలిసి పలు రాజకీయ విషయాలు చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, మురళి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల నడ్డి విరిచేందుకు బస్సు ఛార్జీల పెంపు

**గాంధీభవన్ నుండి అసెంబ్లీ వరకు బస్సులో ప్రయాణిస్తూ ప్రయాణికులతో ముచ్చట్లు**

**ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)**తెలంగాణ ప్రభుత్వం ఆర్టిసి ప్రయాణికులకు షాకింగ్ న్యూస్ ఇచ్చింది. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన విషయం తెలిసిందే. ఇప్పుడు సామాన్యులపై భారం వేసేందుకు రెడీ అయింది. హైదరాబాద్‌లో ఆర్టిసి బస్సుల టికెట్ ధరలు భారీగా పెంచేసింది. ఇప్పటికే బస్ పాస్, టి-24 టికెట్ ధరలను పెంచిన ప్రభుత్వం. తాజాగా నగరంలో టికెట్ ధరలను కూడా పెంచింది. మొదటి 3 స్టేజీలకు రూ. 5, ఆ తర్వాత నుంచి రూ. 10కి పెంచారు. దీనిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,కాలేరు వెంకటేష్,ముఠా గోపాల్ గార్లు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దానిలో భాగంగా మంగళవారం గాంధీ భవన్ నుంచి అసెంబ్లీ వరకు బస్సులో ప్రయాణించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రయాణికులతో మాట్లాడడం జరిగింది. సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు. ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలి. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు,టీ-24 టిక్కెట్ చార్జీలను పెంచింది చాలదన్నట్టు ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతంటిక్కెట్టు ధరలను పెంచడం రేవం త్ అసమర్థ విధానాలకు నిదర్శనం. రాజధాని వాసుల నడ్డివిరిచి ప్రతినిత్యం దాదాపు కోటి రూపాయల భారం మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు అర్థమవుతోంది. తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసిని గట్టెక్కించాల్సిందిపోయి,సామాన్య ప్రయాణికుల నడ్డి విరిచే ప్రయత్నం చేయడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు .

# తెగిన తాత్కాలిక వంతెన వాహనదారుల అవస్థలు,

**- పట్టించుకోని ఆర్ అండ్. బి అధికారులు.**

**- అవస్థలు పడుతున్న జనం మండల కేంద్రానికి రాకపోకలు బంద్,**

**- పేరుకే సర్వేలు ప్రకటనలు...?**

**- పట్టించుకోనే వారె కరువు,**



**ధారూర్ అక్టోబర్ 07( ప్రజా జ్యోతి)** 1967 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అప్పటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి మర్రి చెన్నారెడ్డి కోట్ పల్లి ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకొని నిర్మాణం చేసి ప్రారంబించిన ప్రాజెక్ట్ కు అప్పుడు వేసిన ప్రాజెక్ట్ అప్పటి నుండి ఇప్పటి వంకు ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండి అలుగు ద్వారా వరద నిరు ప్రవహిస్తుంది. అలుగు రుద్రారం నాగసముందర్ గ్రామాల ప్రధాన రహదారి మీదుగా వరద నీళ్లు కాగ్నా నదిలోకి వెళ్తుంది. ప్రతి సంవత్సరం వర్షాలు పాడడం నిల్లు రావడం ప్రజలకు ఇబ్బంది కలగడం సర్వసాధారణం అయిపోయింది. 2016 లో కురిసిన భారి వర్షాలకు వరద నీటికి వంతెన కొట్టుకపొగ అప్పటి అధికారులు తాత్కాలిక వంతెన నిర్మాణం కు శ్రీకారం చుట్టిన అధికారుల ప్రయత్నాలు తల క్రిందులు కాగ కేవలం పైపులు వేసి మట్టి పోసి చేతులు దులుపుకోగా కురిసిన భారి వర్షనికి పైపులు అడ్రస్ లేకుండా వరదకు కొట్టుకుపోయాయి. స్పందించిన అప్పటి వికారాబాద్ జిల్లా కలెక్టర్ తన నిధులలో నుండి 50లక్షల రూపాయలు తక్షణం మంజూరు చేయగా కొట్టుకు పోయిన తాత్కాలిక వంతెన స్థానంలో నూతనంగా పైపులు వేసి పనులు చేసి ఇరువైపులా 14 ఇంచుల వాల్ గోడ నిర్మించి మధ్యలో మట్టి రాళ్ళు వేసి పైన మాత్రం సీసీ వేయగా గత వారం నుండి కురుస్తున్న భారి వర్షాలకు తాత్కాలిక వంతెన కొట్టుకపోగా ఆర్అండ్ బి అధికారులు తిరిగి మట్టి పోసి మౌనం పాటించగా శనివారం రాత్రి కురిసిన భారి వర్షానికి మల్లి కొట్టుకొని పోవడంతో ప్రజలు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందికరంగా మారింది. గత రొండు రోజులుగా వర్షాలు లేకున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ద్విచక్ర వాహనదారులు సాహసం చేస్తూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాల్ పై నుండి ద్విచక్ర వాహనాలను తీసుకోని ప్రమాదం అని తెలిసి కూడా సాహసం చేస్తూన్నా సంబంధిత అధికారుల పనితీరు పై మాట్లాడుతూ వెళ్తున్నారు. వంతెన ధ్వంసం కావడంతో బస్సులు రాక విద్యార్థులు ప్రజలు కష్టాలు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోక పోవడంతో ప్రజలు నాన్న రకాలుగా మాట్లాడుతున్నారు. తెగిపోయిన వంతెనను సరిచేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు అంటున్నారు. సంబందిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోని బాగు చేయాలనీ మండల కేంద్రానికి పనులకోసం రావడానికి కష్టంగా ఉందని ఇటీవలే హై లెవల్ వంతెన ఏర్పాటు చేస్తామని సర్వే కూడా చేశారని ప్రజలు అంటున్నారు. సర్వే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేస్తారా లేకా ఉనికిని కాపాడుకోవడం కోసమే ఉత్తుత్తి సర్వే చేసారా...? అని ప్రజలు అంటున్నారు. కొంత మంది హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కు సుమారు 15 నుండి 20, కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని. కొంతమంది ప్రకటనలు కూడా ఇచ్చుకున్న సందర్భాలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు చేపించినట్లు ప్రజలకు తెలపాలి అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. వాస్తవం ఏమిటంటే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకు ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదు అని తెలుస్తుంది. బ్రిడ్జికి సంబంధించిన ఫైల్ మాత్రం ఆర్థక శాఖలో పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం తెలుస్తుంది.



# కనిపించని ఏనుగు పార్టీ' కథేంటి...?

**- స్థానిక ఎన్నికలకు దూరమా...?**



**ధారూర్ అక్టోబర్ 07( ప్రజా జ్యోతి )** గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఊపు చూపించి,బహుజనుల ఆశలకు చిరునామాగా కనిపించిన బహుజన్ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లాలో ఒక్కసారిగా అదృశ్యమవ్వడం చర్చనీయాంశంగా మారింది 'ఏనుగు' గుర్తుతో రాష్ట్రవ్యాప్తంగా డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో గట్టి పోటీనిచ్చిన బీఎస్పీ స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి ఎక్కడ ఉందో అంతుచిక్కడం లేదు. గ్రామస్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేసుకుంటున్నామంటూ సైలెంట్‌గా ఉన్న పార్టీ, నిజంగానే ఎన్నికలకు దూరంగా ఉందా...? లేక వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తోందా...?

**- గత ఎన్నికల్లో జోష్... ఇప్పుడు గప్ చుప్...?**

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా పరిధిలోని కీలక నియోజకవర్గాల్లో బీఎస్పీ అభ్యర్థులు బరిలో నిలిచారు. వికారాబాద్ ఎస్సీ నియోజకవర్గం ఇక్కడ బీఎస్పీ అభ్యర్థి గోర్లకడ క్రాంతి కుమార్ 2,443 ఓట్లు (1.40%)సాధించారు. కొడంగల్‌లో కుర్వ నర్మద కిష్టప్ప బిఎస్పి తరఫున పోటీ చేసి 2,133 ఓట్లు (1.09%) పొందారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ చేపట్టిన సత్యాగ్రహ దీక్షలకు వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ ఇంటెనుక అరుణ్ వంటి నాయకులు మద్దతుగా పాల్గొనడం కొడంగల్ అభ్యర్థి నర్మద కిష్టప్ప ప్రచారం చేయడం ద్వారా పార్టీ జిల్లాలో చురుగ్గానే ఉన్నట్లు గతంలో కనిపించింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు దక్కకపోయినా,కొన్ని వేల ఓట్లతో తన ఉనికిని చాటుకున్న ఈ పార్టీ,ఇప్పుడు పంచాయతీ,ఎంపీపీ,సర్పంచ్ ఎన్నికల వంటి స్థానిక పోరులో ఏమాత్రం సందడి చేయకపోవడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది.

**- క్యాడర్ ఏమైంది అభ్యర్థులు లేరా...?**

జాతీయ పార్టీ హోదా ఉన్న బిఎస్పి,గ్రామ స్థాయి రాజకీయాల్లో కీలకంగా మారాల్సిన సమయంలో మౌనం వహించడం వెనుక కారణాలు ఏమిటి...?

**- స్థానిక నాయకత్వ లోపం,**

అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా ఇంచార్జ్, నియోజకవర్గ ఇంచార్జ్ స్థాయి నాయకత్వం కనిపించినప్పటికీ, గ్రామ స్థాయిలో (పంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు) అభ్యర్థులను నిలబెట్టేంత బలమైన క్యాడర్,నాయకత్వం లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా కనిపిస్తోంది. స్థానిక ఎన్నికల్లో గ్రామ స్థాయి నుంచి పోరాటం చేయాలంటే పార్టీకి ఆర్థిక వనరులు అవసరం. జాతీయ పార్టీ అయినప్పటికీ, ఇతర ప్రధాన పార్టీల (కాంగ్రెస్, బిఆర్ఎస్)తో పోలిస్తే బిఎస్పి కి అంత బలం,ధనం లేకపోవడం కారణంగా వెనుకడుగు వేసి ఉండవచ్చు.

**- వ్యూహాత్మక మౌనం,**

గ్రామ స్థాయిలో క్యాడర్‌ను పటిష్టం చేసుకునేందుకు 'సైలెంట్' ఆపరేషన్ చేపడుతున్నారని అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో ఓటమి భయాన్ని నివారించి, రాబోయే పెద్ద ఎన్నికల కోసం సన్నద్ధమవుతున్నారనే అభిప్రాయం కూడా ఉంది.



చిన్న పదవుల కంటే, బహుజన రాజ్యాధికారాన్ని స్థాపించడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని,అందువల్ల ఎంపీపీ,సర్పంచ్ పదవులపై ఎక్కువ దృష్టి పెట్టకపోవచ్చని కొందరు విశ్లేషిస్తున్నారు. మొత్తం మీద,వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 'ఏనుగు' వేసిన అడుగులు, స్థానిక ఎన్నికల సమయానికి పూర్తిగా ఆగిపోయినట్లు స్పష్టమవుతోంది. గ్రామ స్థాయిలో బహుజనుల పక్షాన నిలబడతామని ప్రకటించిన పార్టీ,స్థానిక పోరాటంలో కనిపించకుండా పోవడం ఆ పార్టీ శ్రేణుల్లోనే కొంత నిరాశను కలిగిస్తోంది. జాతీయ స్థాయిలో ఉన్న ఈ పార్టీ, స్థానిక రాజకీయాలను ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్నకు కాలమే సమాధానం చెప్పాలి.